# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం FRIDAY 23.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 59 ‖ వెల (Price) రూ.6.50 | చవితి


శుక్రవారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-36. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి ఉదయం 10-39 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: రేవతి రాత్రి 7-54 వరకు. వర్జ్యం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-28 వరకు. రాహుకాలం: ఉదయం 10-44 నుంచి పగలు 12-18 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-33 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-43 నుంచి రాత్రి 7-10 వరకు.




శాంతియుత నిరసనలను అడ్డుకోవద్దు: సుప్రీం ›14

న్యాయస్థానం విజ్ఞప్తితో వైద్యుల సమ్మె విరమణ



పోలీస్‌స్టేషన్లో జర్నలిస్టు సరిత కంటతడి (ఇన్‌సెట్లో) విజయారెడ్డి

# కొండారెడ్డిపల్లిలో గూండారాజ్

- ఇష్టారాజ్యంగా రెచ్చిపోయిన కాంగ్రెస్ మూక
- రుణమాఫీపై ఆరాతీసిన జర్నలిస్టులపై దాడి
- కెమెరాలు, ఫోన్లు, చిప్‌లు లాక్కున్న వైనం
- సీఎం సొంతూరికే వస్తారా అంటూ బెదిరింపు
- కార్లలో వెంటాడి మరీ వేధించిన దారుణం
- పోలీస్‌స్టేషన్‌లోనూ మహిళలపై దౌర్జన్యం
- సాక్ష్యం ఉందా అంటూ పోలీసుల నిర్లిప్తత
- ఎస్పీకి కేటీఆర్ ఫోన్.. ఆ తర్వాతే కదలిక
- ఎస్కార్ట్ ఇచ్చి హైదరాబాద్‌కు పంపిన తీరు
- దాడిని ఖండించిన జర్నలిస్టు సంఘాలు



మహిళా జర్నలిస్టులపై దాడిచేసిన ఘటనలో నిందితుడు అనిల్. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సన్నిహితంగా ఉన్న ఫొటో (ఫైల్)

## సీఎం సొంత ఊరిలో మహిళా జర్నలిస్టులపై దాష్టీకం

ప్రజల పక్షాన ప్రశ్నించడమే నేరమన్నట్టు.. అక్షరంపై అధికారం కక్ష కడుతున్నది. సామాన్యులపై దాడులు సర్వసామాన్యమైన చోట జర్నలిస్టులపైనా దాడులకు తెగబడుతున్నది... ఇద్దరు మహిళా జర్నలిస్టులు ఆవుల సరిత, విజయారెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ప్రగల్భాల నేపథ్యంలో ఆయన సొంతూరు కొండారెడ్డిపల్లిలో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి చెప్పాలనుకోవడమే వారు చేసిన నేరం! సీఎం ఇలాకాలో రైతులు రుణమాఫీపై ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలనుకోవడమే వారు చేసిన పాపం! భజంత్రీలుగా ఉండలేక స్వతంత్రంగా సాహసించడాన్ని మరుగుజ్జు మనస్తత్వం తట్టుకోలేకపోయింది. అంతే.. ఏలికకు కోపం వచ్చింది! పది నిమిషాల్లోనే పదుల సంఖ్యలో గూండాలు రంగంలోకి దిగారు. మహిళా పాత్రికేయులను చుట్టుముట్టారు. గురువారం ఉదయం నుంచి సుమారు నాలుగు గంటలపాటు భయానక కాండ కొనసాగింది. కెమెరాలు, ఫోన్లు గుంజుకున్నారు. వారిని బురదలోకి నెట్టేశారు. తీసుకోబోతే ఒకరికొకరు ఫోన్లు విసిరేసుకుంటూ వెకిలి ఆట ఆడారు. పట్టుకుని వేధించారు. వెళ్లిపోతుంటే వెంటాడారు. పదుల సంఖ్యలో కార్లతో వారిని చేజ్ చేశారు. ఇంత జరుగుతున్నా వారికి రక్షణగా ఎవరూ రాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. భీతిల్లిపోయిన మహిళా జర్నలిస్టులిద్దరూ రక్షణ కోరుతూ తామే ›10వ పేజీలో



సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో రుణమాఫీపై వార్తల కవరేజీకి వెళ్లిన జర్నలిస్టు సరితను అడ్డగించి దాడిచేస్తున్న కాంగ్రెస్ మూకలు

- రేవంత్ రైతు ద్రోహం.. కేటీఆర్ అల్టిమేటం

## రైతన్న ధర్నాలతో దద్దరిల్లిన తెలంగాణ

- రేవంత్ దైవ ద్రోహం.. హరీశ్ పరిహారం





రైతుల రుణాల మాఫీలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ చేవెళ్లలో గురువారం రైతులతో కలిసి ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, బీఆర్‌ఎస్ నేత స్వామిగౌడ్, కార్తీక్‌రెడ్డి తదితరులు



దేవుళ్లపై ఒట్టు పెట్టి మరీ రుణమాఫీ చేయలేకపోయిన సీఎం రేవంత్‌ను క్షమించాలని కోరుతూ యాదగిరిగుట్టలో పూజలు నిర్వహిస్తున్న మాజీమంత్రి హరీశ్, నేతలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, లక్ష్మారెడ్డి, గొంగిడి సునీత, దేశపతి, దేవీప్రసాద్, ఎర్రోళ్ల తదితరులు

# గల్లా పట్టి అడుగు.. ఈ సిగ్గులేని సర్కారును!

## రుణమాఫీ వదిలేస్తే.. భరోసా ఎగవేతే

- ఇప్పుడు విడిచిపెడితే.. వరుసగా కోతలు పెట్టుకుంట పోతరు
- వందశాతం మాఫీ ఎప్పటిలోగా చేస్తారో తేదీ ప్రకటించాలె
- రుణమాఫీపై రైతులకే కాదు దైవానికీ రేవంత్‌రెడ్డి ద్రోహం
- అధికారులను కాదు.. కాంగ్రెసోళ్లను నిలదీయాలె: కేటీఆర్
- సర్కార్ ధోకాపై బీఆర్‌ఎస్ నిరసన.. రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

హైదరాబాద్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): ఆగస్టు 15లోగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్టేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా రుణమాఫీ చేయకుండా దైవద్రోహం చేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. రుణమాఫీపై నమ్మించి మోసం చేసిన సిగ్గులేని కాంగ్రెస్ సర్కారును గల్లాపట్టి అడగాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి ప్రజలు తనను నమ్మరని భావించి ఎక్కడికిపోతే అక్కడ దేవుళ్లపై ఒట్టేసి ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులతో ఓట్లు వేయించుకొని రేవంత్‌రెడ్డి అవతలపడ్డారని మండిపడ్డారు. 'పంద్రాగస్టులోగా రైతులందరికీ రుణమాఫీ చేయలేదని తేలిపోయింది. ఎప్పటిలోగా వందశాతం రుణమాఫీ చేస్తావో గడువు తేదీని ప్రకటించు' అని రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. రుణమాఫీకి రూ.49 వేల కోట్లు ›8వ పేజీలో

కేసీఆర్ హయాంలో 72 లక్షల మంది రైతులకు రైతుబంధు వేశాం. అప్పుడు లేని సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నయ్. రుణమాఫీ జరుగుతుందని అధికారులు చెప్తున్నారు. మనం అడగాల్సింది అధికారులను కాదు. రుణమాఫీ ఎందుకు కాలేదని ఓట్లు వేసిన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలె.

మాటలు చెప్పినంత ఈజీ కాదు ప్రభుత్వాన్ని నడపడం. చెట్టుకు కట్టేసి కొడుతా, తొండలు జొర్రకొడుతా అని గతంలో రేవంత్ మాట్లాడిండు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే అదే పని ఆయనకు ప్రజలు చేస్తారు. ఒక్క రుణమాఫీ మాత్రమే కాదు.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్ల మీద కూడా వెంటపడుతం. - కేటీఆర్



తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో ధర్నా టెంటును కూల్చివేసి, బీఆర్‌ఎస్ కార్యకర్తలను చెదరగొడుతున్న పోలీసులు

## నిరసనపై కాంగ్రెస్ విధ్వంసకాండ

- బీఆర్‌ఎస్ శాంతియుత ధర్నాపై దాడి.. రాళ్లు, గుడ్లు విసిరి కాంగ్రెస్ మూకల వీరంగం
- పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు గాయాలు.. నేతల కార్లు, వాహనాల అద్దాలు ధ్వంసం
- గంటపాటు బీభత్సం.. చేష్టలుడిగిన పోలీసులు.. తుంగతుర్తి నియోజకవర్గంలో ఘటన
- గాయపడినవారిని పరామర్శించేందుకు వస్తున్న మాజీ మంత్రిని అడ్డుకున్న పోలీసులు
- రేవంత్ డైరెక్షన్‌లోనే దాడులు.. మోసాలను కప్పిపుచ్చేందుకు హింస : జగదీశ్‌రెడ్డి ›7


## రేవంత్.. నీ పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకో!

- రుణమాఫీపై రైతులనే కాదు.. దేవుళ్లను మోసం చేసిన చరిత్ర నీది
- రేవంత్‌ను క్షమించాలని, ప్రజలను కాపాడాలని నర్సన్నకు మొక్కినం
- 46% మందికే రుణమాఫీ.. పూర్తిగా చేయలేదని మంత్రులే చెప్తున్నరు
- రుణమాఫీపై శ్వేతపత్రం ఇవ్వాలి.. 7 నెలల వడ్డీని సర్కారే భరించాలి
- త్వరలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రైతు యాత్ర: మాజీ మంత్రి హరీశ్
- సీఎం పాపం ప్రజలకు తాకకుండా యాదగిరిగుట్టలో పరిహార పూజలు
- ఆలేరు, జనగామలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన

యాదాద్రి భువనగిరి/జనగామ, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాప పరిహారం కోసం తాను ఒట్టు పెట్టిన దేవుళ్ల వద్దకు వెళ్లి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో దగా పడుతున్న రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో రైతుయాత్ర చేపడుతారని వెల్లడించారు. గురువారం ఆయన పలువురు బీఆర్‌ఎస్ నేతలతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ తూర్పు గోపురం వద్ద పాప పరిహార పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత హరిత హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఆ తరువాత ఆలేరు పట్టణంలో బీఆర్‌ఎస్ నిర్వహించిన రైతు ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే పల్లా ›7వ పేజీలో

సెప్టెంబర్ 1 నుంచి స్పామ్ మెసేజ్‌లను నిషేధించండి ›14

టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశం



## గ్రూప్-2 షెడ్యూల్ విడుదల

### డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 22(నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ కొత్తగా విడుదల చేసింది. ఈ పరీక్షలను డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం వెబ్‌నోట్ విడుదల చేసింది. ఈ పరీక్షలను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు.

పేపర్/సబ్జెక్టు.. పరీక్ష తేదీ

- పేపర్-1: జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీ — డిసెంబర్ 15, 2024 (ఉదయం)
- పేపర్-2: హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ — డిసెంబర్ 15, 2024 (మధ్యాహ్నం)
- పేపర్-3: ఎకనామిక్స్ అండ్ డెవలప్‌మెంట్ — డిసెంబర్ 16, 2024 (ఉదయం)
- పేపర్-4: తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ — డిసెంబర్ 16, 2024 (మధ్యాహ్నం)

## ఖర్గేను కాదనలేక.. అదానీని అనలేక!



అదానీ అక్రమాలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఈడీ ఆఫీసు ముందు కాంగ్రెస్ ధర్నాలో మాట్లాడుతున్న సీఎం రేవంత్

- ఈడీ ఆఫీస్ ముందు ధర్నాలో ముఖ్యమంత్రి తర్జన భర్జన
- అదానీని విమర్శించేందుకు నోరు రాని రేవంత్‌రెడ్డి
- సెబీ చైర్‌పర్సన్ రాజీనామా, బర్తరఫ్‌పైనే ఫోకస్ ›11
- సంబంధం లేకున్నా రాజీవ్ విగ్రహ ప్రస్తావన
- కేసీఆర్, కేటీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలకే పరిమితం
- విస్మయం వ్యక్తం చేస్తున్న రాజకీయ విశ్లేషకులు

## వచ్చే నెల 25న కోర్టుకు రండి!

సీఎం రేవంత్‌కు కోర్టు సమన్లు

రిజర్వేషన్ల మీద తప్పుడు ప్రచారంపై బీజేపీ నేత కేసు

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): బీజేపీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా చేసిన వ్యాఖ్యలపై నమోదైన కేసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు గురువారం సమన్లు జారీచేసింది. వచ్చే నెల 25న ఆయన గానీ, ఆయన తరఫున న్యాయవాది గానీ కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ›12వ పేజీలో

## జనవరి నుంచి సన్నబియ్యం

- పీడీఎస్ బియ్యం దారితప్పితే చర్యలు
- పట్టుబడితే ఏకంగా డీలర్ షిప్ రద్దు
- డీలర్ల సమస్యలను పరిష్కరిస్తాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు వచ్చే జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తామని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సచివాలయంలో ›12వ పేజీలో